

గోపూజ నిర్వహిస్తున్న లక్ష్మణ్‌రావు

గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

● భజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు

బర్కత్‌పుర, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని భజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.ఆర్.లక్ష్మణ్‌రావు డిమాండ్ చేశారు. మంగళవారం కాచిగూడ శ్యామ్‌బాబా మందిర్ వద్ద గోమాత రాష్ట్ర మాత పేరుతో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవులను కాపాడుకోవాలని కోరారు. గోవులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. గోవును, భూమిని, దేశాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. గోవుల అక్రమవధను నిరోధించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సురేందర్ పురంజి, సంజయ్‌కుమార్, శ్రీనివాస్‌గుప్తా, వినయ్ తివారి, మనోజ్, రామేశ్వర్ మిశ్రా, గోవింద్ ఇండోరియా, ప్రియాచారి, భవానీ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



91 బూత్ కమిటీ అధ్యక్షుడిగా సాయికుమార్

నల్లకుంట, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): నల్లకుంట డివిజన్ 91 బూత్ కమిటీ అధ్యక్షుడుగా సాయికుమార్ నియమితులయ్యారు. మంగళవారం ఆయనకు కార్పొరేటర్ యాకర అమృత నియామకపత్రం అందజేశారు. నల్లకుంటలో జరిగిన సమావేశంలో డివిజన్ బీజేపీ కన్వీనర్ నర్సింగ్‌రావు, ప్రధాన కార్యదర్శి సురేష్‌యాదవ్, శ్యామ్‌రాజ్ ముదిరాజ్, కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వానికి విశేష స్పందన

నల్లకుంట, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ సభ్యత్వానికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని తెలుగు యువత తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కె.కిరణ్‌కుమార్ అన్నారు. టీడీపీ సభ్యత్వం రూ.100 తీసుకున్నట్లయితే ప్రమాద బీమా రూ.5 లక్షలు పొందవచ్చని, ఈ పద్ధతికి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శ్రీకారం చుట్టారని ఆయన పేర్కొన్నారు. మంగళవారం హైదర్‌గూడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ అధినేత, ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పార్టీ సభ్యత్వ నమోదు టార్గెట్‌ను తెలుగు యువత శ్రేణులు పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలకు తెలుగు యువతను రంగంలోకి దింపేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్‌లో టీడీపీని బలోపేతం చేయడమే తమ ఏకైక లక్ష్యమన్నారు.



సమావేశంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆ పార్టీ నేతలు

బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య సోదరభావాన్ని దెబ్బతీస్తోంది

● సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీల నేతలు

రాంనగర్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఫాసిస్టు విధానాలను అమలు చేస్తూ ప్రజల మధ్య సోదరభావాన్ని దెబ్బతీస్తుందని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నేతలు ఆరోపించారు. పదేళ్ల కాలంలో కార్పొరేట్ విధానాలను అవలంబిస్తూ దేశ సహజ సంపదనంతా దోచిపెట్టిందని విమర్శించారు. ఈ నేపథ్యంలో అమరుల ఆశయ సాధనకు రెండు న్యూడెమోక్రసీ పార్టీలు ఐక్యమవుతున్నాయన్నారు. మంగళవారం విద్యానగర్‌లోని మార్క్స్ భవన్‌లో న్యూడెమోక్రసీ పార్టీల విలీన సభ పోస్టర్‌ను ఆ పార్టీల నేతలు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. దేశంలో ఆకలి, అసమానతలు, నిరుద్యోగం, ప్రశ్నించే వారిని అణచివేయడం నిత్యకృత్యంగా జరుగుతున్నాయని ధ్వజమెత్తారు. విప్లవకారుల ఐక్యత రెండు న్యూడెమోక్రసీ పార్టీల విలీన సభ ఈ నెల 28న జరుగుతుందని, ఈ సభకు ప్రజలు పెద్దఎత్తున హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో పీవోడబ్ల్యూ, ఐఎఫ్‌టీయు, పీడీఎస్‌యూ నేతలు జి.అనసూయ, భారతి, శివబాబు, మల్లికార్జున్, యాదన్న, మహేష్, నాగరాజు, కె.శ్రీనివాస్, గడ్డం శ్యామ్, ఆసిఫ్, గౌతమ్, మధు తదితరులు పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎంపీ హనుమంతరావు

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

● మాజీ ఎంపీ హనుమంతరావు

రాంనగర్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఉచిత వైద్య శిబిరాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీ వి.హనుమంతరావు సూచించారు. అంబర్‌పేట నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సలీముద్దీన్ ఆధ్వర్యంలో ముషీరాబాద్ గురునానక్ కేర్ సౌజన్యంతో బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని రహత్‌నగర్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వీహెచ్ వైద్య శిబిరం ప్రారంభించి మాట్లాడుతూ పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆరోగ్యశ్రీ ఖర్చు పరిమితిని 10 లక్షలకు పెంచారని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్‌యాదవ్, కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్, ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ, నాయకులు జమీరుద్దీన్, షేక్ సర్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థులను ఆదుకోవాలి

● ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ద్వారకానాథ్‌రెడ్డి

నల్లకుంట, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): లోకల్ మెరిట్‌తో తెలంగాణలో సీట్లు పొందేలా మెరిట్ లిస్టును విడుదల చేసి రాష్ట్ర వైద్య విద్యార్థులను ఆదుకోవాలని కాళోజీ వైద్య విశ్వవిద్యాలయం పాలకమండలికి, రాష్ట్ర ప్రభుత్వానికి ఐఎంఏ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ దువ్వూరు ద్వారకానాథ్‌రెడ్డి, డాక్టర్ అశోక్‌లు విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదర్‌గూడలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నీట్ పీజీ కౌన్సిలింగ్ 2024-25 కి సంబంధించి ఆల్ ఇండియా కోటాలో రెండు రౌండ్లు పూర్తయ్యాయని, కానీ మెరిట్ లిస్టు లేనందున తెలంగాణ రాష్ట్ర వైద్య విద్యార్థులు కనీసం రాష్ట్రంలోని కాలేజీల్లో సీట్లు పొందలేక పోతున్నారని అన్నారు. వైద్య విద్యార్థులకు ఉపయోగపడేలా వెంటనే లోకల్ మెరిట్ లిస్టును విడుదల చేసి ఆదుకోవాలని వారు కోరారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

బర్కత్‌పుర, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): పట్టాలు దాటుతూ రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం. ఉప్పుగూడ-ఫలక్‌నామా రైల్వేస్టేషన్ల నడుమ కందిగల్ గేట్ వద్ద 40 ఏళ్ల వ్యక్తి పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

క్రిస్మస్‌కు ముస్తాబైన చర్చిలు







క్రిస్మస్‌కు ముస్తాబైన ప్రేయర్‌పవర్ చర్చి, పార్సిగుట్టలోని చర్చివద్ద వద్ద ఏర్పాటు చేసిన క్రిస్మస్ ట్రీ, అలంకరించిన బాకారం వెస్లీ చర్చి

ముషీరాబాద్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న క్రిస్మస్ పండుగను వైభవంగా నిర్వహించేందుకు ముషీరాబాద్ నియోజకవర్గంలో చర్చిలను అందంగా ముస్తాబు చేశారు. బుధవారం తెల్లవారుజామునుంచే చర్చిలలో సామూహిక ప్రార్థనలు ఏసు ప్రభు భక్తి గీతాల ఆలాపన, బైబిల్‌లోని దైవసందేశాన్ని అందించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. నియోజకవర్గంలో ప్రసిద్ధిగాంచిన రాంనగర్ ప్రేయర్‌పవర్ చర్చి, బాప్టిస్ట్ చర్చి, ప్రార్థన వీరుల చర్చి, హోబ్రోన్ చర్చ్, ఎంబీ చర్చి, యునైటెడ్ ఫెలోషిప్ చర్చి, బాకారం వెస్లీ చర్చిలు ముస్తాబయ్యాయి. చర్చీల వద్ద క్రిస్మస్ ట్రీ, స్టార్స్, రంగురంగుల విద్యుత్ దీపాలతో ముస్తాబ్ చేశారు. బైబిల్‌లోని దైవ సందేశాన్ని అందించేందుకు పాస్టర్లకోసం వేదికలు ఏర్పాటు చేశారు.

చర్చిలో ఏర్పాటు చేశాం

క్రిస్మస్ సందర్భంగా వేల సంఖ్యలో చర్చికు హాజరయ్యే క్రైస్తవులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశాం. ఆలిండియా ప్రేయర్‌పవర్ చర్చి డైరెక్టర్ శ్యామ్ అబ్రహం బైబిల్‌లోని దైవ సందేశాన్ని అందిస్తారు.

- బ్రహం, ప్రేయర్ పవర్ చర్చి పాస్టర్

ఏసుక్రీస్తులా దయాగుణం కలిగి ఉండాలి

● ఎమ్మెల్యే ముఠాగోపాల్

ముషీరాబాద్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఏసుక్రీస్తులా ప్రతి ఒక్కరూ దయాగుణాన్ని అలవర్చుకోని పేదలకు చేయూతనివ్వాలని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. మంగళవారం పార్సిగుట్టలో విజయ్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముఠాగోపాల్ చర్చి పాస్టర్‌లతో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు అనుసరనీయమని అన్నారు. క్రీస్తు బోధనలు అనుసరిస్తూ ముందుకు సాగినప్పుడు శాంతియుత వాతావరణం నెలకొంటుందని అన్నారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠాజైసింహ, ముషీరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయుడు శ్రీకాంత్ ముదిరాజ్,



పార్సిగుట్టలో క్రిస్మస్ కేక్‌ను కట్‌చేస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

ఆనంద్, కురిపి, దీన్‌దయాల్‌రెడ్డి, భిక్షపతియాదవ్, నందికంటి గోపాల్‌రావు, సత్యనారాయణబాబు, బంటి తదితరులు పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

● ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

రాంనగర్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం.కోదండరాం హామీ ఇచ్చారు. తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కార్యాలయంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించి మాట్లాడారు. సుమారు 20 శాతం యువత ఉపాధి పొందుతున్న రియల్ ఎస్టేట్ రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. ఆ దిశగా మీరు చేసే సూచనలను ప్రభుత్వానికి నివేదిస్తానని ఆయన పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ సజీవంగా ఉండాలంటే ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. అదే విధంగా హౌసింగ్ బోర్డు ద్వారా నూతన కాలనీలను ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నారగోని ప్రవీణ్‌కుమార్, పగడాల రంగారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.నర్సయ్యలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్న అన్ని రకాల వ్యాపారులు, సంస్థలు సభ్యులుగా చేరాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల కమిటీలను ఏర్పాటు చేసి అసోసి



తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం తదితరులు

యేషన్లు బలోపేతం చేస్తామన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఉండి వివిధ రంగాలలో సమాజ సేవ చేస్తున్న గ్రేటర్ ప్రాజెక్ట్స్ ఎం.డి.సయ్యద్ ఇమామ్, కరుణాకర్లకు అసోసియేషన్ తరఫున జ్ఞాపికలను అందజేసి సన్మానించారు.

కార్యక్రమంలో నాయకులు పెద్దిరాజు, శ్రీధర్, లక్ష్మణరావు, వెంకటేశ్వర్లు, రహీముద్దీన్, రవీందర్‌గౌడ్, రియాజ్, కె.జనార్ధన్, సెల్ వెంకన్న, నిర్మలారెడ్డి, సుజాత, వనజ, రాజిరెడ్డి, సంతోష్, కరుణాకర్, పేరం వెంకటేశ్వరయాదవ్, తివారి, వెంకటేష్‌గౌడ్, జైపాల్‌రెడ్డి, కె.సుధాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

రాంనగర్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): అంబర్‌పేట నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడానికి ప్రజలు ముందుకు రావాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సూచించారు. మంగళవారం బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని ఇంద్రప్రస్థకాలనీలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డితో కలిసి ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ప్రారంభించి మాట్లాడారు. సీసీ కెమెరాలతో దొంగతనాలు, అసాంఘిక కార్యక్రమాలను అరికట్టవచ్చని అన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బి.వెంకటరెడ్డి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



సీసీ కెమెరాలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



కిషన్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న సంఘం సభ్యులు

ఆదివాసీ ఎరుకల సమస్యలు పరిష్కరించాలి

చిక్కడపల్లి, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని ఆదివాసీ ఎరుకలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు కోరారు. తమ సమస్యలను వివరిస్తూ కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డిని సంఘం ప్రతినిధులు మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి 500 కోట్ల నిధులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కిషన్‌రెడ్డిని కోరినట్లు వివరించారు. పలు సమస్యలను ఆయనకు వివరించామని తెలిపారు. శ్రీరామ్‌సదానందం, కూతాడి రవికుమార్, రమేష్, దేవరాయ, దేవరాజు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



బూత్ కమిటీ అధ్యక్షులను అభినందిస్తున్న వినయ్‌కుమార్

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

చిక్కడపల్లి, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో కృషి చేయాలని బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంటు జాయింట్ కన్వీనర్ వినయ్‌కుమార్ పిలుపునిచ్చారు. గాంధీనగర్ డివిజన్‌లో బూత్ కమిటీ నియామకం పూర్తి చేసిన బూత్ కమిటీ అధ్యక్షులను ఆయన మంగళవారం అభినందించారు. 271 బూత్ కమిటీ అధ్యక్షుడు సురేష్‌రాజును డివిజన్ బీజేపీ శ్రేణులతో కలిసి శాలువా కప్పి అభినందించారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు రత్న సాయిచంద్, సీనియర్‌నేతలు శ్రీకాంత్, దామోదర్, సత్తిరెడ్డి, నవీన్, కుమార్, ప్రశాంత్, స్థానికులు కృష్ణచారి, ప్రదీప్, అలి తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మహేష్‌యాదవ్ తదితరులు

సమర శంఖం సభను విజయవంతం చేయాలి

● బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహేష్‌యాదవ్

అంబర్‌పేట, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): బీసీ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జనవరి 8వ తేదీన ఇందిరాపార్కు వద్ద నిర్వహించే బీసీ విద్యార్థుల సమర శంఖం సభను విజయవంతం చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొడుగు మహేష్‌యాదవ్ పిలుపునిచ్చారు. బీసీ విద్యార్థుల సమర శంఖం పోస్టర్‌ను ఆయన మంగళవారం అంబర్‌పేట బీసీ హాస్టల్‌లో విద్యార్థులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ హాస్టల్‌కు సొంత భవనాలు లేవని వెంటనే సొంత భవనాలను నిర్మించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు ఇచ్చే విధంగా బీసీ విద్యార్థులకు కూడా ర్యాంకుతో సంబంధం లేకుండా స్కాలర్‌షిప్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రైవేట్ యూనివర్సిటీలో బీసీలకు రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు అనంతుల సాయిగౌడ్, శ్రీనివాస్, హరి, వెంకటేష్, ప్రసాద్, రమేష్, అనిల్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగ్‌జన్ డెఫ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నూతన కమిటీ

'దివ్యాంగ్‌జన్' అసోసియేషన్ కమిటీ ఎన్నిక

రాంనగర్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగ్‌జన్ డెఫ్ ఎంప్లాయి అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కె.శివానందం, ప్రధాన కార్యదర్శిగా ఎస్.శివప్రసాద్, అసోసియేట్ అధ్యక్షులుగా బి.కృష్ణంచారి, వి.శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలిగా జి.సాయిమౌనిక, ఉపాధ్యక్షులుగా డి.చంద్రప్రకాష్, శ్రీనివాస్, శ్రీధర్, ఇందిరా, కోశాధికారిగా బి.శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా లింగయ్య, నాగేశ్వర్, రామేష్వర్‌రాజులతోపాటు మరో 8 మంది ఎగ్జిక్యూటీవ్ సభ్యులుగా ఎన్నుకున్నారు.



జెమినీకాలనీలో మహిళలకు చీరలు పంపిణీ చేసిన కాంగ్రెస్ సికింద్రాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు మురళీమోజేస్ తదితరులు

క్రీస్తు బోధనలు అనుచరణీయం

● మురళీమోజేస్

ముషీరాబాద్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఏసుక్రీస్తు బోధనలు అనుసరనీయమైనవని కాంగ్రెస్ సికింద్రాబాద్ జిల్లా మురళీమోజేస్ అన్నారు. మంగళవారం జెమినీకాలనీ ముషీరాబాద్ నియోజకవర్గం బి-బ్లాక్ మహిళా కమిటీ అధ్యక్షురాలు అనురాధ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మురళీ మోజేస్ మాట్లాడుతూ ఏసు ప్రభూ బోధనల వలే ప్రేమ, శాంతి, దయా, క్షమాపణ గుణం కలిగి ఉండి తోటివారిని ప్రేమించాలని అన్నారు. కార్యక్రమంలో ముషీరాబాద్ నియోజకవర్గం క్రిష్టియన్ మైనార్టీ కోఆర్డినేటర్ మైకల్ తదితరులు పాల్గొన్నారు.

గంగపుత్ర కాలనీలో....

ముషీరాబాద్ డివిజన్ గంగపుత్రకాలనీ వెస్ట్ పార్సిగుట్టలోని స్వాత్నా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోవింద్ హాజరై క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. ట్రస్ట్ ప్రతినిధులకు, విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.



నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉప్పల శ్రీనివాస్ గుప్తా

ఆర్యవైశ్యులను ఏకం చేయడమే ఐవీఎఫ్ లక్ష్యం

● ఉప్పల శ్రీనివాస్ గుప్తా

ముషీరాబాద్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): దేశ వ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్యులను ఏకం చేయాడమే అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ (ఐవీఎఫ్) లక్ష్యమని టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కో కన్వీనర్, ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. మంగళవారం ముషీరాబాద్‌లోని ఆర్యవైశ్య భవన్‌లో అంద ర్ రాష్ట్రీయ వైశ్యా మహాసమ్మేళనం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం, 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అన్ని రంగాలలో రాణించాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆర్యవైశ్యుల సంక్షేమానికి వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్యవైశ్యులకు అండగా నిలిచారన్నారు. పేద ప్రజలందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఐవీఎఫ్ అంతర్జాతీయ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గంజి రాజమౌళి గుప్తా, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ గుప్తా, సీనియర్ నాయకులు సత్యయ్య, కృష్ణమూర్తి, ప్రసాద్, రజినీకాంత్, ఐవీఎఫ్ మహిళా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు భాగ్యలక్ష్మి, మంజుల తదితరులు.



హుండీ డబ్బులు లెక్కిస్తున్న ఈవో మహేందర్ కుమార్, తదితరులు

ముషీరాబాద్ మహాకాళి హుండీ లెక్కింపు

ముషీరాబాద్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్‌లో ప్రసిద్ధిగాంచిన మహాకాళి దేవాలయ హుండీ లెక్కింపు మంగళవారం నిర్వహించారు. దేవాదాయశాఖ ఈవో మహేందర్‌కుమార్ పర్యవేక్షణలో హుండీ లెక్కింపు నిర్వహించారు. భక్తులు హుండీలో వేసిన కానుకలు రూ.72,660 వచ్చాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు వై.చంద్రమౌళి, సిబ్బంది సురేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ నాయకుడు శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



రవికుమార్‌యాదవ్‌కు నియామక పత్రం అందజేస్తున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ తదితరులు

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రజా సంబంధాల అధికారిగా రవికుమార్

రాంనగర్, డిసెంబరు 24 (ఆంధ్రజ్యోతి): జాతీయ బీసీ సంక్షేమ సంఘం, ప్రజా సంబంధాల అధికారిగా ఎస్.రవికుమార్‌యాదవ్ నియమితులయ్యారు. మంగళవారం బీసీ భవన్‌లో ఎంపీ ఆర్.కృష్ణయ్య ఆయనకు నియామక పత్రం అందజేశారు. రవికుమార్‌యాదవ్ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతకు న్యాయం చేస్తానన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ నాయకులు నీల వెంకటేష్, వేముల రామకృష్ణ, జి.అనంతయ్య, అంజి, నందగోపాల్ తదితరులు పాల్గొన్నారు.